క్లుప్తంగా

విద్యార్థుల సరస్వతీ పూజ



నాగాయలంక: ఈనెల 17న పబ్లిక్ పరీక్షలకు హాజరు కాబోతున్న స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ 2024– 25 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు శనివారం భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజ చేశారు. మంచి ఫలితాలు సాధించాలనే అభిలాషతో లంక వెంకట చలపతిరావు(రిటైర్డ్ టీచర్) పూజాధికములు నిర్వహించారు. పాఠశాల హెచ్.ఎం పీవీఎస్వీ ప్రసాద్ పర్యవేక్షణలో తుంగల కళ్యాణి, రిటైర్డ్ హెచ్.ఎం పీవీ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మచిలీపట్నం- తిరుపతి రైలును పునరుద్ధరించాలి



పెదకళ్లేపల్లి(మోపిదేవి): మచిలీపట్నం నుంచి తిరుపతి వెళ్లే రైలు కొంతకాలంగా నిలిపివేశారని, తిరిగి వెంటనే పునరుద్ధరించాలని విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఏ పటేల్‌ను విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బూరగడ్డ శ్రీనాథ్ ఆధ్వర్యంలో కోరారు. విజయవాడలోని ఆయన ఛాంబర్‌లో శనివారం కలిసి మచిలీపట్నం నుంచి తిరుపతి, అరుణాచలం వరకు రైలు నడపాలని వినతిపత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించినట్లు విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు పల్నాటి వెంకట స్వామి నాయుడు, వెలుగంటి శివాజీ, అరజా ఏడుకొండలు తదితరులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలి



అచ్చెంపాలెం(ఘంటసాల): ఇంటింటికీ వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు తడి, పొడి చెత్తను వేరు వేరుగా అందించాలని మండల ఈఓపీఆర్డీ కె.వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని అచ్చెంపాలెం గ్రామంలో తడి, పొడి చెత్త సేకరణ, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఈఓపీఆర్డీ వెంకటేశ్వరరావు శనివారం పరిశీలించారు. చెత్త సేకరిస్తున్న గ్రీన్ అంబాసిడర్ల పనితీరును, చెత్త నుంచి సంపద తయారీ కేంద్ర నిర్వహణను తనఖీ చేసి సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజులపాటి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అవయవ దాత బచ్చు ప్రదీప్ సజీవం



అవనిగడ్డ: ఇటీవల మరణించిన బచ్చు ప్రదీప్ ఎనిమిది మందికి అవయవ దానం చేయడం ద్వారా వారందరిలో జీవించే ఉంటారని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది తిమ్మన సుబ్బారావు అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో శనివారం బచ్చు ప్రదీప్ సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అందరితో ఎంతో కలివిడిగా ఉండే ప్రదీప్ బ్రెయిన్ స్ట్రోక్‌తో అకాల మరణం చెందడం దురదృష్టకరమన్నారు. ఆయన చనిపోయినా అవయవ దానాల ద్వారా ఎనిమిది మందిలో జీవించే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు ఎంఈవో టీవీఎం రాందాస్, అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జీవో నాగభూషణం, సీనియర్ న్యాయవాది పర్చూరి రాఘవేంద్ర రావు, ఏఎస్ఐ గణేష్‌తో పాటు పలువురు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళలు ఉన్నతులుగా ఎదగాలి

- ఘనంగా మహిళాదినోత్సవం
- మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ నియోజకవర్గాల్లో నిర్వహణ

మచిలీపట్నంటౌన్: అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ నియోజకవర్గాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. మచిలీపట్నంలో కృష్ణా జిల్లా బీసీ సంక్షేమ సంఘ కార్యాలయం వద్ద శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం జిల్లా అధ్యక్షుడు కేవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సీహెచ్ సుభాషిణి మాట్లాడుతూ మహిళలు మరిన్ని రంగాల్లో ఉన్నతులుగా రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయినిలకు సన్మానం చేశారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును 2005 అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేతుల మీదగా అందుకున్న సుభాషిణితో పాటు ఉపాధ్యాయినిలు కృష్ణకుమారి, శ్రీదేవి, శైలజ, దుర్గాభవాని, స్వరూప కూసోద్ బేగంలను సన్మానించటం ఆనందగా ఉందన్నారు. బీసీ మహిళా సంఘం నగర అధ్యక్షురాలు టి.నాగ శిరీష, ప్రధాన కార్యదర్శిగా వీరమల్లు అంజినాదేవి, నాయకులు టీ రాజ్యలక్ష్మి, దేవిక, ఆదిలక్ష్మి, ముంతాజ్, ఎస్ వాణి, శ్రీదేవి, పద్మజ, వసంత కుమారి తదితర మహిళలను సత్యన్నారాయణ ఘనంగా సన్మానించారు. తొలుత సావిత్రిభాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. బెరాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రైతు బజారులో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కూరగాయలు విక్రయించే మహిళా వ్యాపారులకు ఆ సంస్థ అధినేత డాక్టర్ బీఎస్ కిరణ్‌పాల్ చీరలను అందజేసి సత్కరించారు. పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు. స్థానిక రోటరీ హాల్లో హ్యూమానిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు నూర్జహాన్ ప్రభుత్వ జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డీ ఆశాలత, వివిధ రంగాల్లో ప్రతిభ చూపుతున్న 18 మంది మహిళలను సత్కరించారు.

మచిలీపట్నంటౌన్: నగరంలోని ఏపీఎస్ఆర్టీసీ కార్యాలయంలో మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కృష్ణా జిల్లాలోని ఐదు డిపోలలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులను, కార్మిక సంఘాల నాయకులకు జిల్లా ప్రజా రవాణాధికారిణి ఏ వాణిశ్రీ ఘనంగా సన్మానించి ప్రతిభా ధృవీకరణ పత్రాలను అందజేశారు. మహిళా ఉద్యోగులు వాణిశ్రీని సత్కరించారు.

డీఎస్పీ విద్యశ్రీకి సత్కారం

అవనిగడ్డ: దివిసీమలోని పలు ప్రాంతాల్లో మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. చల్లపల్లి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక డీఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ విద్యశ్రీకి క్లబ్ ప్రతినిధులు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీఎస్పీని ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి రాయపాటి రాధాకృష్ణ, కస్తూరి వెంకట వరప్రసాద్ కోశాధికారి ముమ్మనేని నాని, పలువురు క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు యాసం చిట్టిబాబు ఆర్థిక సహాయంతో మహిళా పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు సమకూర్చారు. వీటిని సర్పంచ్ గొరుముచ్చు ఉమా, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షుడు మండలి వెంకట్రామ్ కార్మికులకు అందించారు. తొలుత మహిళా దినోత్సవ కేక్‌ను కట్ చేసి మహిళలకు పంపిణీ చేశారు. అవనిగడ్డ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఉమారాణి మహిళా అధ్యాపకులు, సిబ్బందిని ఘనంగా సత్కరించారు.



మచిలీపట్నంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

మండల సమాఖ్య కార్యాలయంలో..

ఘంటసాల: మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఏపీఎం ఎం.పాండురంగ ప్రసాద్ అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని సీసీలు ఎం.ఝాన్సీరాణి, జి.నాగేశ్వరమ్మ, ఏవీ నరసమ్మ, ఎకౌంటెంట్‌లు ఒ.జానకి, చిత్ర, ఘంటసాల, కొడాలి, లంకపల్లి క్లస్టర్లలో ప్రతిభ చూపిన వీఓఏలు పి.సౌమ్యవాణి, వి.శ్రీలక్ష్మి, టి.నాగపుష్పావతి, ఎ.ప్రమీల, వి.రజని, ఇ.ఉదయలక్ష్మిలను వీఓఏలు, సిబ్బంది సన్మానించి బహుమతులు అందించారు. పాఠశాల విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మండల సమాఖ్య సభ్యులు, వీఓఏలు, సిబ్బంది పాల్గొన్నారు.



ఘంటసాల వెలుగు కార్యాలయంలో..

సాగరతీరంలో వేడుకలు

కోడూరు: హంసలదీవి సాగరతీరంలో మహిళా దినోత్సవం వినూత్నంగా నిర్వహించారు. రెండవ శనివారం సెలవుదినం కావడంతో వివిధ ప్రాంతాలకు చెందిన పర్యాటకులు తీరానికి పెద్దసంఖ్యలో తరలివచ్చారు. మహిళా దినోత్సవ నేపథ్యంలో కొంతమంది మహిళలు తమ స్నేహితులతో కలిసి తీరంలో సందడి చేశారు. తీరానికి మహిళలు అధికంగా రావడంతో పాలకాయతిప్ప మెరైన్ పోలీసులు బీచ్ వద్దే వేడుకలను నిర్వహించారు. మెరైన్ సిబ్బంది మహిళా పర్యాటకులతో కేక్ కట్ చేయించి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు మహిళలను సత్కరించారు. బీచ్ వద్ద అనుకోకుండా ఇలాంటి వేడుకలను నిర్వహించిన మెరైన్ పోలీసులకు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. మెరైన్ సీఐ సురేష్‌రెడ్డి, ఎస్ఐ పూర్ణమాధురి, రైటర్ రెహ్మాన్‌జానీ, సిబ్బంది పోతురాజు, ఆలీ, ఆనందరాజు, తదితరులు పాల్గొన్నారు.



హంసలదీవి సాగరతీరంలో కేక్ కట్ చేస్తున్న మహిళలు

మహిళా చైతన్య యాత్ర

నాగాయలంక: ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక రక్షణసైన్యం (సాల్వేషన్ ఆర్మీ)ఆధ్వర్యంలో శనివారం నాగాయలంక ప్రధాన వీధుల్లో మహిళా చైతన్య యాత్ర జరిపారు. తొలుత స్థానిక బోస్ బొమ్మ సెంటర్‌లోని సంస్థ కార్యాలయం నుంచి ప్రధాన మార్గాల నుంచి కృష్ణానదీ తీరంలో శ్రీరామ పాదక్షేత్రం పుష్కర ఘాట్ వరకు యాత్ర నిర్వహించారు. మహిళ అనాదిగా తరచూ అణచివేతకు, నిర్లక్ష్యానికి గురవుతుందని ప్లకార్డులతో నినాదాలు చేశారు. తొలుత మహిళలకు కానుకలు అందజేశారు. రక్షణసైన్యం మహిళా విభాగం జిల్లాఅధికారి మేజర్ దీనరత్నకుమారి, సంస్థ జిల్లా అధికారి (డి.ఓ) మేజర్ తెలగతోటి ప్రసాదరావు, జి.రత్నం, కెప్టెన్ జి.కెజియా, లెఫ్టినెంట్ వరకుమారి, ఉష, వకీలదేవి, హెల్పర్ వై.దేవి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

జీవన ప్రమాణాల మెరుగుకు..

పెడన: కుటుంబం ఆర్థికంగా నిలుదొక్కుకోవాలన్నా, జీవన ప్రమాణాలు మెరుగుపడాలన్నా ఆ ఇంటి ఇల్లాలిపై ఆధారపడి ఉంటుందని పెడన పురపాలక సంఘ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా), కృష్ణ యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యఅతిథిగా నాగకుమారి పాల్గొన్నారు. 21వ వార్డు కౌన్సిలర్ కొనసం కరుణకుమారి, కృష్ణా యువజన సంక్షేమ సంఘం పీడీ కిరణ్‌కుమార్, టీఎంసీ భోగేశ్వరరావు, అర్చన, నాగమ్మ, ప్రశాంతికుమారి, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, యువజన సంఘ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ నాగకుమారి, కౌన్సిలర్ కరుణకుమారిలను మహిళలు ఘనంగా సన్మానించారు. చివరగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో..

అవనిగడ్డ: అవనిగడ్డ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక రెవెన్యూ సమావేశపు హాలులో శనివారం జరిగిన కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. తొలుత డీఎస్పీ విద్యశ్రీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీఎస్పీని సత్కరించారు. రక్తదానం చేసిన 20 మందికి సర్టిఫికెట్లు అందించారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాక్టర్ వంగర శేష గిరిరావు, ఏ వీరకుమారి, మత్తి శ్రీనివాసరావు, ఏవీ రావు, టీవీ గిరి, కోడూరు శ్రీనివాసరావు, రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ భోగాది సుబ్రహ్మణ్యేశ్వరరావు, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు. స్థానిక ఏపీఎస్ఆర్టీసీ డిపోలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా కండక్టర్లు, ఉద్యోగులను డీఎం కె.హనుమంతరావు సత్కరించారు.



నాగాయలంకలో రక్షణ సైన్యం ఆధ్వర్యంలో..

చల్లపల్లి: స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో వైఎస్సార్ సీపీ మండల యువజన అధ్యక్షుడు వెనిగళ్ళ తారక జగదీష్ ఆధ్వర్యంలో శనివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చల్లపల్లి జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, వక్కలగడ్డ, పురిటిగడ్డ, మాజేరు గ్రామ సర్పంచులు వల్లూరు ఉమ, మాతంగి రమ్య, కళ్ళేపల్లి లక్ష్మి, చల్లపల్లి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు బళ్లా లలితకుమారి, ఉప్పల వెంకటేశ్వరమ్మ, వైఎస్సార్ సీపీ మండల మహిళా అధ్యక్షురాలు బొందలపాటి లక్ష్మి, మహిళా నాయకురాలు మేరుగు ఝాన్సీలక్ష్మిలను సత్కరించారు. నడకుదురు సర్పంచ్ గోరిపర్తి సురేష్, జిల్లా నాయకులు, ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్, మత్తి రాంబాబు, పాగోలు నాగసీతారామరావు (ఫణి), పిన్నిగంటి రవి, ఎస్సీ సెల్ నాయకులు జుజ్జువరపు భాగ్యారావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేరుగు రమేష్, మైనార్టీ సెల్ నాయకులు హర్షద్, మోదుమూడి కుటుంబరావు, యద్ల జగదీష్, అర్జునరావు, పైడిపాముల వెంకటేశ్వరరావు, కొమ్ము డేవిడ్, విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

చిన్నారులకు రొట్టెల పంపిణీ

మోపిదేవి: జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మోపిదేవి ఎస్టీ కాలనీలో చిన్నారులకు రొట్టెలు పంపిణీ చేశారు. కోసూరువారిపాలెం మాజీ ఉపసర్పంచ్ కోసూరు రామాంజనేయులు, వెంకటేశ్వారవు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక పాలనలో..

కృత్తివెన్ను: కుటుంబాన్ని చక్కదిద్దడంలోనే కాదు ప్రజారంజకమైన పాలన అందించడంలో సైతం మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారని కృత్తివెన్ను జెడ్పీటీసీ సభ్యురాలు మైల రత్నకుమారి అన్నారు. శనివారం ఆమె జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికను కలిసి మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నవయస్సులో ఎంపీపీగా, జెడ్పీటీసీ సభ్యురాలిగా పనిచేసిన రత్నకుమారిని పలువురు మహిళాదినోత్సవం సందర్భంగా అభినందించారు.

బహుమతులు అందజేత

పెడన: పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి, వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు, వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీవాసవి క్షేత్రంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణ శ్రీవాసవి మహిళా మండలి ప్రధాన కార్యదర్శి మామిడి సావిత్రి, కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొమ్మ్మూరి విజయదుర్గ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ కృష్ణా జిల్లా చైర్మన్ కొల్లూరి చిన్న మాట్లాడారు. అమ్మవారి సన్నిధిలో ఉంచిన చీర జాకెట్టు పసుపు కుంకుమ గాజులతో వేద ఆశీర్వచనాలను పలువురు మాతృమూర్తులకు ఆలయ ప్రధాన అర్చకుడు స్వర్ణ సాయిబాబు అందజేశారు. అమ్మ ఫుడ్ ఫౌండేషన్ ద్వారా ఎనిమిదేళ్లుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న యర్ర చౌడేశ్వరిని సత్కరించి నూతన పట్టువస్త్రాలను అందజేశారు. కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. చిట్టూరి పశుపతినాథ్ బాబు, పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు కొల్లూరి మంజులత, గౌరవాధ్యక్షుడు కొమ్మ్మూరి సుధారాణి, ఉపాధ్యక్షురాలు జవ్వాజి మాధవి, కొమ్మ్మూరి సంధ్యారాణి, కోశాధికారి పొన్నూరు అపర్ణ, కార్యదర్శి కొమ్మ్మూరి సుమన, కార్యవర్గ సభ్యులు కొల్లూరి పద్మ, మామిడి రేణుక, తమ్మన పుష్పవల్లి, సభ్యులు వంకదారు లక్ష్మి జవాజి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సత్కారం

గూడూరు: మహిళా దినోత్సవం గూడూరులో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పీఏసీఎస్ రైతు కమ్యూనిటీ హాలులో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. పలువురు మహిళలను సత్కరించారు. సర్పంచి లింగం సులోచనారాణి, డీసీ చైర్మన్ పోతన స్వామి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ అధికారులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



చల్లపల్లిలో మహిళలకు సన్మానం



మచిలీపట్నం ఆర్టీసీ కార్యాలయంలో..



గూడూరులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



జెడ్పీచైర్‌పర్సన్ హారికను అభినందిస్తున్న కృత్తివెన్ను జెడ్పీటీసీ రత్నకుమారి



పెడనలో చౌడేశ్వరిని సన్మానిస్తున్న పట్టణ వాసవి మహిళామండలి సభ్యులు



అవనిగడ్డలో మహిళా ఉద్యోగులను సత్కరిస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

పెయింటింగ్ పోటీలో సంధ్యారాణి ప్రతిభ



జిల్లా కలెక్టర్ బాలాజీ నుంచి ప్రథమ బహుమతి అందుకుంటున్న సంధ్యారాణి



కలెక్టర్ డీకే బాలాజీ నుంచి ద్వితీయ బహుమతి అందుకుంటున్న శివసాయిప్రసన్న

నాగాయలంక: జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బందరులో జిల్లా స్థాయిలో 'ఉమెన్ ఎంపవర్‌మెంట్'పై నిర్వహించిన పెయింటింగ్ పోటీల్లో స్థానిక విద్యాభారతి పబ్లిక్ స్కూలు తొమ్మిదో తరగతి విద్యార్థిని వి.హేమంత్ సంధ్యారాణి ప్రథమ స్థానం సాధించింది. గత వారం మండల స్థాయిలో పోటీలు జరిపి గెలుపొందిన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపించారు. పెయింటింగ్‌లో జిల్లా విజేతగా నిలిచిన సంధ్యారాణి శనివారం మచిలీపట్నంలో జరిగిన బహుమతుల ప్రదానోత్సవంలో జిల్లా కలెక్టర్ డీకే బాలజి, ఎస్పీ గంగాధరరావు, జేసీ గీతాంజలి శర్మ చేతుల మీదుగా పెయింటింగ్‌లో జిల్లా ప్రథమ బహుమతి అందుకుంది. జిల్లా విజేతగా నిలిచిన ఈ బాలికను అవనిగడ్డ సబ్ డివిజన్ పోలీస్ అధికారిణి తాళ్ళూరి విద్యాశ్రీ మార్గ దర్శనం, సీఐ యువకుమార్, నాగాయలంక ఎస్ఐ కలిదిండి రాజేష్, పాఠశాల కరస్పాండెంట్ ఆకుల వెంకట రత్నారావు, అకడమిక్ డైరక్టర్ ఏవీ శేషుబాబు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రసన్నకు జిల్లా ద్వితీయ బహుమతి

పెడన: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెడన పోలీసు శాఖ నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో కళాంజలి హైస్కూల్ విద్యార్థిని పి.శివసాయి ప్రసన్న (9వ తరగతి)పెడన నియోజకవర్గ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిందని ఆ స్కూలు ప్రిన్సిపాల్ కె.దిలీప్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మచిలీపట్నం జెడ్పీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జేసీ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ గంగాధరరావు చేతుల మీదుగా ప్రసన్న ద్వితీయ బహుమతిని అందుకుందన్నారు. ఈ సందర్భంగా ప్రసన్నను కరస్పాండెంట్ కె.ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

రెండెకరాల వరికుప్ప దగ్ధం



మంటలను ఆర్పుతున్న బందరు అగ్నిమాపక దళం

గూడూరు: కప్పలదొడ్డిలో వరికుప్పకు శనివారం తెల్లవారుఝామున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. గ్రామానికి చెందిన అందె పోతురాజుకు చెందిన పొలాన్ని అదే గ్రామానికి చెందిన అప్పికట్ల లక్ష్మణరావు కౌలుకు సాగు చేస్తున్నాడు. సదరు పొలంలో రెండెకరాల సార్వా పంట వరికుప్ప వేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం వరికుప్ప నుంచి మంటలు రావడంతో గుర్తించిన స్థానికులు మచిలీపట్నం అగ్నిమాపక దళానికి సమాచారం ఇవ్వగా వచ్చి మంటలను అదుపు చేశారు. దీనిపై బాధిత రైతు గూడూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. పెడన సీఐ నాగేంద్ర ప్రసాద్, ఎస్సై సత్యనారాయణ పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్తమ పౌరులుగా గుర్తింపు పొందాలి

మోపిదేవి: క్రమ శిక్షణతో బాగా చదువుకుని ఉత్తమ పౌరులుగా గుర్తింపు పొందాలని డీఈవో రామారావు అన్నారు. మండలంలోని మోపిదేవి ఆదర్శపాఠశాల, పెదప్రోలు జెడ్పీపాఠశాలలో శనివారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం మోపిదేవి గ్రామ సర్పంచ్ నందిగం మేరీరాణి, పెదప్రోలు గ్రామ సర్పంచ్ పాలిమెట్ల ఏసుబాబు ఆయా పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సాయంత్రం కార్యక్రమాలలో డీఈవో మాట్లాడుదారు. తొలుత ఆయా పాఠశాలల్లో విద్యా ప్రగతిని పాఠశాల హెచ్ఎంలు స్వరూపరాణి, అనూరాధ చదివి వినిపించారు. తరగతుల వారీగా ఉత్తమ ప్రగతిని సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. జెడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, ఎంపీపీ రావి దుర్గావాణి, రావి నాగేశ్వరావు, నాదెళ్ల శరత్‌శంద్రబాబు, విశ్రాంత హెచ్ఎం విజయరమ, ఆది రాంబాబు, ఆకుల వెంకట్రామయ్య, గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పెదప్రోలులో బహుమతులు అందజేస్తున్న డీఈవో రామారావు, జెడ్పీటీసీ మల్లికార్జునరావు

లోక్ అదాలత్‌లో 117 కేసులు పరిష్కారం

బంటుమిల్లి: స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో 117 కేసులు పరిష్కారం అయ్యాయి. మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి ఎం. భాస్కరరావు పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రిమినల్ కేసులు 30, ఎస్టీసీ కేసులు 82, సీపీ నాలుగు కేసులను రాజీ చేసుకుని పరిష్కారం చేసుకున్నారు. తొలుత న్యాయమూర్తి ఎం.భాస్కరరావు లోక్ అదాలత్ గురించి మాట్లాడుతూ లోక్ అదాలత్‌లు విజయవంతం కావాలంటే కక్షిదారులతోపాటు పోలీసులు, న్యాయవాదుల సహకారం అవసరమన్నారు. సీనియర్ న్యాయవాదులు యాళ్ల సోమశేఖర్(శ్యాంబాబు), కే ఆంజనేయులు, వై.ప్రసాదు, ఎక్సైజ్ సీఐ వైవీ రమణ, బంటుమిల్లి, కృత్తివెన్ను ఎస్ఐలు ఏ.గణేష్‌కుమార్, ఏ.పైడిబాబు పలు గ్రామాల కక్షిదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి భాస్కరరావు

సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక



బాలికల జట్టుకు ఎంపికైన క్రీడాకారులు



బాలుర జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

మొవ్వ: స్థానిక శ్రీ మండవ కనకయ్య జెడ్పీ హైస్కూలు క్రీడా మైదానంలో ఉమ్మడి కృష్ణా జిల్లా సబ్ జూనియర్ బాల,బాలికల కబడ్డీ జట్లను ఎంపిక చేసినట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు రామారావు, మండలి మనోహరి శనివారం తెలిపారు. బాలుర విభాగంలో 12 మంది క్రీడాకారులతోపాటు మరొక ఆరుగురిని (రిజర్వుడు) ఎంపిక చేశామని తెలిపారు. బాలికల విభాగంలో 15 మంది క్రీడాకారిణిలను సెలెక్ట్ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్రబాబు, టీపీఎస్ ప్రసాద్, శ్రీధర్, వెంకటేశ్వరరావు, ఎస్ కృష్ణప్రసాద్ నాయక్, కల్యాణి (శాప్ కోచ్) తమ సహకారాన్ని అందజేశారు.